ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 25.09.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. 'మేక్ ఇన్ ఇండియా' మొదలుపెట్టి 12 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఈ కార్యక్రమంలో భాగంగా సాధించిన విజయాలను కొనియాడారు.

2. ఆయుష్మాన్ భారత్ కింద ఇప్పటివరకు సుమారు 13 కోట్ల మంది రోగులకు చికిత్స అందించారని, జాతీయ ఆరోగ్య సంస్థ ద్వారా దాదాపు రెండు లక్షల కోట్ల రూపాయలు పంపిణీ చేయబడ్డాయని కేంద్రమంత్రి జేపీ నడ్డా పేర్కొన్నారు.

3. ప్రతి ఒక్కరి సహకారం, భాగస్వామ్యంతో మాత్రమే వికసిత్ భారత్ సాధ్యమవుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

4. ఈరోజు ఛత్తీస్‌గఢ్, తూర్పు మధ్యప్రదేశ్, తూర్పు ఉత్తరప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, సిక్కిం, విదర్భ ప్రాంతాలలో భారీ నుండి అతి భారీ వర్షాలను సూచిస్తూ, వాతావరణ శాఖ ఆరెంజ్ రంగు హెచ్చరికను జారీ చేసింది.

---------------------------------------------------------------------------------------------

**PM-MAKE IN INDIA**

'మేక్ ఇన్ ఇండియా' మొదలుపెట్టి 12 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఈ కార్యక్రమంలో భాగంగా సాధించిన విజయాలను కొనియాడారు. ఈ కార్యక్రమం వలన భారత్ లోనే తయారీలు పెరిగాయని, దేశంలో పెట్టుబడులు పెరిగాయని , దేశం నుండి ఎగుమతులు పెరిగాయని సోషల్ మీడియా పోస్ట్ లో పేర్కొన్నారు. అన్ని రంగాలలో ఈ మార్పు కనిపిస్తుందని, దేశ ఎదుగుదల, వృద్ధికి తోడ్పడే మౌలిక సదుపాయాలు , సంస్థలు, నవీన కల్పనల అభివృద్ధికే ఈ 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమం అని అన్నారు.

NSD

**NADDA - AAROGYA MANTHAN**

ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజనకు ఎనిమిదేళ్లు , ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్‌కు ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా 'ఆరోగ్య మంథన్ 2026' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయుష్మాన్ భారత్ పథకం దేశ ఆరోగ్య సంరక్షణ రంగ స్వరూపాన్ని మార్చివేసిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జె. పి. నడ్డా అన్నారు. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రసంగిస్తూ , ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మన్తన్ జన ఆరోగ్య యోజన కారణంగా 90 శాతం క్యాన్సర్ కేసులకు ముప్పై రోజుల్లోనే చికిత్స ప్రారంభమవుతోందని తెలిపారు. ఆయుష్మాన్ భారత్ కింద ఇప్పటివరకు సుమారు 13 కోట్ల మంది రోగులకు చికిత్స అందించారని , జాతీయ ఆరోగ్య సంస్థ ద్వారా దాదాపు రెండు లక్షల కోట్ల రూపాయలు పంపిణీ చేయబడ్డాయని పేర్కొన్నారు. ఆయుష్మాన్ భారత్ ఇప్పుడు అన్ని 36 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో అమలు చేయబడుతోందని , దీనివల్ల పెద్ద సంఖ్యలో వలస కార్మికులు లబ్ధి పొందుతున్నారని తెలిపారు. ప్రభుత్వం డిజిటల్ హెల్త్‌కేర్‌ను బలోపేతం చేయడం కొనసాగిస్తుందని , పౌరులకు మరింత రోగి-కేంద్రీకృత సేవలను అందించడానికి సాంకేతికతను ఉపయోగిస్తుందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి ఈ రెండు పథకాల కింద అత్యుత్తమ పనితీరు కనబరిచిన రాష్ట్రాలు , కేంద్ర పాలిత ప్రాంతాలకు అవార్డులను ప్రధానం చేశారు. భారతదేశ డిజిటల్ ఆరోగ్యం , ఆరోగ్య హామీ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు 'నేషనల్ హెల్త్‌కేర్ ప్రొవైడర్స్ రిజిస్ట్రీ మొబైల్ యాప్', 'సెక్యూర్ డేటా ఎన్విరాన్‌మెంట్ ' అప్లికేషన్‌ను కూడా మంత్రి ప్రారంభించారు. రోజంతా జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్ర , రాష్ట్రాల సీనియర్ నాయకులు , ఆరోగ్య సంరక్షణ సంస్థలు , బీమా సంస్థలు , రంగ నిపుణులు పాల్గొన్నారు. వీరంతా ఈ కార్యక్రమాల కింద సాధించిన పురోగతిని సమీక్షిస్తూ, భారతదేశ ఆరోగ్య వ్యవస్థ పరివర్తన తదుపరి దశపై చర్చిస్తున్నారు.

NSD

PM-JAN SEVA

ప్రతి ఒక్కరి సహకారం , భాగస్వామ్యంతో మాత్రమే విక్సిత్ భారత్ సాధ్యమవుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. సేవా సంకల్ప్ అభియాన్ కింద వారణాసి నుంచి వడ్నగర్ వరకు యాత్ర చేస్తున్న సేవా యాత్రికులతో వర్చువల్‌గా జరిపిన సంభాషణలో శ్రీ మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. తన జీవితాన్ని తీర్చిదిద్దిన విలువలను వడ్నగర్ అందించగా , కాశీ ఆ విలువలకు సేవ అనే అసంఖ్యాకమైన రంగులను అద్దిందని ప్రధానమంత్రి అన్నారు. యువత కూడా సేవ అనే అనేక రంగులతో ఈ యాత్రను సుసంపన్నం చేస్తున్నందుకు ఆయన ఆనందం వ్యక్తం చేశారు. గత 12 ఏళ్లలో భారతదేశంలో నగరాలకు, గ్రామాలకు మధ్య అంతరం గణనీయంగా తగ్గిందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. నేడు గ్రామాల్లో మౌలిక సదుపాయాలు గణనీయంగా మెరుగుపడగా , దేశంలోని మహిళల్లో ఆత్మనిర్భరత కూడా పెరిగింది.

NSD

## PM- DEEN DAYAL

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించారు. సమాజంలో అట్టడుగున ఉన్న వ్యక్తి అభ్యున్నతియే దేశ నిర్మాణానికి పునాది అని పండిట్ ఉపాధ్యాయ భావించారని సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. ఆయన అంత్యోదయ తత్వం ప్రజా సంక్షేమానికి, జాతీయ ప్రగతికి గొప్ప స్ఫూర్తిగా నిలుస్తూనే ఉందని ప్రధానమంత్రి అన్నారు. ఈ సందర్భంగా, సామాజిక, జాతీయ బాధ్యతలను నెరవేర్చడానికి పండిట్ ఉపాధ్యాయ ఆలోచనలు, ఆదర్శాలను అంతర్గతంగా అలవర్చుకోవాలనే సంకల్పాన్ని ప్రతి ఒక్కరూ కనబరచాలని కోరారు.

NSD

## INDIA-LDC SUPPORT

అత్యంత వెనుకబడిన దేశాలతో ఉన్న దృఢమైన భాగస్వామ్యాన్ని భారతదేశం పునరుద్ఘాటించింది. న్యూయార్క్‌లో జరిగిన 81వ ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం

సందర్భంగా, విదేశాంగ మంత్రిత్వ శాఖలోని ఆర్థిక సంబంధాల కార్యదర్శి సుధాకర్ దలేలా , అత్యంత వెనుకబడిన దేశాల వార్షిక మంత్రివర్గ సమావేశంలో పాల్గొన్నారు. అత్యంత వెనుకబడిన దేశాలు సుస్థిరంగా , తిరుగులేని విధంగా అభివృద్ధి పథం నుండి బయటపడటానికి, అందుబాటులో ఉండే ఆర్థిక సహాయం , స్థానిక ఉత్పత్తిలో పెట్టుబడులు , ఉద్యోగ కల్పన , సాంకేతిక భాగస్వామ్యాలు అవసరమని మంత్రి పిలుపునిచ్చారు. థాయ్‌లాండ్, ఫిలిప్పీన్స్, జపాన్, ఐక్యరాజ్యసమితి విపత్తు ప్రమాద నివారణ కార్యాలయం సంయుక్తంగా నిర్వహించిన 'సమ్మిళిత విపత్తు - వాతావరణ స్థితిస్థాపకత ' అనే అంశంపై జరిగిన సమావేశంలో మంత్రి దలేలా ప్రసంగిస్తూ, భారతదేశ పటిష్టమైన ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, ప్రమాద-ఆధారిత మౌలిక సదుపాయాలు , విపత్తు సంసిద్ధతతో పాటు , విపత్తు స్థితిస్థాపక మౌలిక సదుపాయాల కూటమి , భారత్-ఆసియా సహకారాన్ని ప్రముఖంగా ప్రస్తావించారు. ముందస్తు హెచ్చరికలను సకాలంలో చర్యలుగా మార్చాల్సిన అవసరాన్ని తెలుపుతూ, 2030లో నాల్గవ ఐక్యరాజ్యసమితి ప్రపంచ విపత్తు ప్రమాద నివారణ సదస్సుకు ఆతిథ్యం ఇవ్వడానికి భారతదేశం చేసిన ప్రతిపాదనను పునరుద్ఘాటించారు. దేశం నేతృత్వంలోని అనుసరణ కోసం ఊహించదగిన ఆర్థిక సహాయం అందించాలని , ఇచ్చే ఆర్థిక సహాయం, బలహీన దేశాలు , వర్గాలపై రుణ భారాన్ని పెంచకుండా వారిని రక్షించాలని అన్నారు.

NSD

**GUWAHATI-VANDE MATARAM CAMP**

ఈరోజు గౌహతిలోని శ్రీమంత శంకరదేవ కళాక్షేత్రంలోని బని కంట కాకతి ఆడిటోరియంలో మేరా యువ భారత్ కామ్రూప్ మెట్రో ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నిర్వహించే వందేమాతరం శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరాన్ని ప్రారంభించిన సందర్భంగా యువజన సంక్షేమ , క్రీడల శాఖ మంత్రి బిశ్వజిత్ దైమరీ , యువత స్వయం సమృద్ధి సాధించి , సమర్థులైన వ్యక్తులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. కేవలం బహుమతులు గెలుచుకోవడం కోసమే కాకుండా , మంచి

ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి , సమాజ పురోగతికి దోహదపడటానికి కూడా క్రీడలను కొనసాగించాలని ఆయన అన్నారు. సెప్టెంబర్ 24 నుండి 30 వరకు జరుగుతున్న ఈ శిబిరంలో అస్సాం, నాగాలాండ్, అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయ, సిక్కిం, పశ్చిమ బెంగాల్, బీహార్ రాష్ట్రాల నుండి సుమారు 150 మంది యువకులు పాల్గొంటున్నారు. వారం రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో భారతదేశపు గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని చాటిచెప్పేందుకు సాంప్రదాయ నృత్య, సంగీత కార్యక్రమాలు , సాంస్కృతిక మార్పిడులు , దేశభక్తి కార్యక్రమాలు , రాజ్యాంగ అవగాహన కార్యక్రమాలు , యువతతో సంభాషణలు వంటివి ఉంటాయి. ఈ కార్యక్రమానికి క్రీడలు మరియు యువజన సంక్షేమ శాఖ డైరెక్టర్ అంకుర్ భరాలి , అస్సాం కామరూప్ మెట్రో 'మేరా యువ భారత్' డైరెక్టర్ దీనబంధు సాహ్ కూడా హాజరయ్యారు.

NSD

## REV ASIAN GAMES-TABLE TENNIS

ఆసియా క్రీడల టేబుల్ టెన్నిస్ మిక్స్డ్ డబుల్స్ కేటగిరీలో భారత్ కు కాంస్య పతకం సాధించింది. సెమీ ఫైనల్స్ లో చైనీస్ జోడీ వాంగ్ చుక్ విన్, సన్ ఇంగ్ షా తో తలపడిన భారత్ జోడీ దియా చితాలే , మనూష్ షా 0-3 తేడాతో ఓడిపోయారు. ప్రపంచ ర్యాంకింగ్ లో 8వ స్థానంలో ఉన్న భారత జోడీ , క్వార్టర్స్ లో ప్రపంచ ర్యాంకింగ్స్ లో 4వ స్థానంలో ఉన్న హాంగ్ కాంగ్ జోడీ వాంగ్ టింగ్, డూ హోయి కెమ్ పై 3-1 తేడాతో గెలిచి సెమీస్ కి చేరుకున్నారు. ఈ టేబుల్ టెన్నిస్ మిక్స్డ్ డబుల్స్ కేటగిరీలో ఇది భారత్ కి 2వ పతాకం కాగా, 2018 ఆసియా క్రీడల్లో శరత్ కమల్, మణిక బాత్రా జోడీ దేశానికి తొలిసారిగా కాంస్య పతకాన్ని అందించారు.

NSD

## JAISHANKAR-MEETING

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ ఈరోజు న్యూయార్క్‌లో తన జమైకా సహచరి కమినా జాన్సన్ స్మిత్, ఘనా విదేశాంగ మంత్రి శామ్యూల్ ఒకుడ్జెటో అబ్లాక్వా, సురినామ్ విదేశాంగ మంత్రి మెల్విన్ బౌవా మరియు ఈస్ట్ వెస్ట్ సెంటర్ అధ్యక్షురాలు సెలెస్ట్ కానర్స్‌తో చర్చలు

జరిపారు. ఈ సమావేశంలో, ప్రపంచం కేవలం రెండు ఎంపికలకే పరిమితం కాదని, దేశాలు తమ ప్రయోజనాలు, విలువలు, విశ్వాసం ఆధారంగానే తమ నిర్ణయాలు తీసుకుంటాయని చర్చించినట్లు జైశంకర్ సోషల్ మీడియా పోస్ట్‌లో తెలిపారు. గ్లోబల్ సౌత్ ఆకాంక్షలు , వాస్తవాలను ప్రతిబింబించేలా సంస్కరణల ఆవశ్యకతను గుర్తిస్తూనే, ఐక్యరాజ్యసమితి అనివార్యమని కూడా వారు అంగీకరించారు. భౌగోళిక రాజకీయ విభజన , సంఘర్షణలు, వాతావరణ మార్పులు , ఆర్థిక అనిశ్చితి మరియు సాంకేతిక అంతరాయం వంటి పరిస్థితుల మధ్య కూడా గ్లోబల్ సౌత్ వాణికి ప్రాధాన్యత కొనసాగుతుందని డాక్టర్ జైశంకర్ పేర్కొన్నారు.

NSD

**POWER SECRETARY**

భారతదేశంలో ప్రతిపాదిత EPR రియాక్టర్ల ఏర్పాటుపై భారత్, EDF మధ్య కొనసాగుతున్న సహకారాన్ని సమీక్షించేందుకు, విద్యుత్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి పంకజ్ అగర్వాల్ ఈరోజు న్యూఢిల్లీలో ఫ్రాన్స్‌కు చెందిన EDF గ్రూప్ ఛైర్మన్ మరియు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ బెర్నార్డ్ ఫోంటానాతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో EPR సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, అణు రంగానికి సంబంధించిన భారతదేశ నియంత్రణ సంస్కరణలు, పంప్డ్ హైడ్రో స్టోరేజ్ ప్రాజెక్టులపై సహకారం, పటిష్టమైన, పరస్పర ప్రయోజనకరమైన భాగస్వామ్యానికి భవిష్యత్ కార్యాచరణ వంటి అంశాలపై చర్చలు జరిగాయి. భారీ స్థాయి స్థానికీకరణ కోసం భారతదేశంలో ఒక పర్యావరణ వ్యవస్థను, సరఫరా గొలుసును నిర్మించేందుకు తాము చేస్తున్న ప్రయత్నాల గురించి ఈడీఎఫ్ భారత పక్షానికి తెలియజేసింది. అలాగే, బహుళ అణు రియాక్టర్లతో కూడిన ఒక భారీ కార్యక్రమం, భారత పరిశ్రమ సామర్థ్యాలను ఉపయోగించుకోవడం ద్వారా సరఫరాదారులకు విశ్వాసాన్ని ఇస్తుందని, భారీస్థాయి ఉత్పత్తి వల్ల కలిగే ప్రయోజనాలను (ఎకానమీస్ ఆఫ్ స్కేల్) సాధ్యం చేస్తుందని పునరుద్ఘాటించింది.

NSD

---

**NADDA - AAROGYA MANTHAN**

Union Health and Family Welfare Minister J. P. Nadda has said that Ayushman Bharat scheme has transformed the country's healthcare landscape. Addressing the inaugural event of Aarogya Manthan 2026 in New Delhi today, Mr Nadda said today the treatment of 90 per cent of cancer cases starts within thirty days due to Ayushman Bharat Pradhan Mantri Jan Arogya Yojana. The Minister highlighted that around 13 crore patients have been treated under Ayushman Bharat so far and nearly two lakh crore rupees has been disbursed by the National Health Authority. The Minister said Ayushman Bharat is now being implemented in all 36 States and Union Territories, benefiting a large number of migrant workers. Mr. Nadda said the government will continue to strengthen digital healthcare and use technology to provide more patient-centric services to citizens. The Aarogya Manthan 2026 marks eight years of Ayushman Bharat Pradhan Mantri Jan Arogya Yojana and five years of Ayushman Bharat Digital Mission. During the event, Union Health Minister presented awards to best performing States and Union Territories under both schemes. Mr Nadda also launched the National Healthcare Providers Registry Mobile App and Secure Data Environment application to further strengthen India’s digital health and health assurance ecosystem. The day long event has brought together senior leaders from the Centre and States, healthcare institutions, insurers and domain experts. They are reviewing the progress made under these initiatives and deliberating on the next phase of India’s health system transformation.

**<><>DIPENDRA/PHONE/ANUPAM/1331**

**<><>ANUPAM/1232**

--------------------------------

**REV ASIAN GAMES-TABLE TENNIS**

**At the Asian Games, Indian Mixed Doubles pair of Diya Chitale and Manush Shah signed off with a podium finish in table tennis at Aichi-Nagoya in Japan today. The Indian pair ranked eighth in the world, settled for a bronze medal after losing to World Champions and Chinese combination Wang Chuqin and Sun Yingsha 0-3 (8-11, 5-11, 8-11) this afternoon.** The achievement marks India's second-ever table tennis mixed doubles medal at the Asian Games. The first came through Sharath Kamal and Manika Batra, who won bronze at the 2018 Asian Games in Jakarta. Chitale and Shah had stormed into the semifinals, defeating Hong Kong's world No. 4 duo Wong Chun

Ting and Doo Hoi Kem. 3-1 (11-6, 13-15, 11-9, 11-5) in the quarterfinal this morning.

SWATI/NET/1600

**ASIAN GAMES KABADDI SEMIFINALS**

India’s men’s and women’s kabaddi teams have entered the finals at the Asian Games after registering comprehensive victories in their respective semifinal matches. The women defeated Nepal 48-24, while the men outplayed Thailand 66-28, keeping their unbeaten run intact.India’s women led 31-17 at half-time and dominated throughout the match. The men also took a commanding 37-18 lead in the first half and maintained their superiority in the second. The Indian men secured 15 bonus points, compared with five by Thailand. Both Indian teams will face the winners of the Iran-Chinese Taipei matches in the finals. India have dominated women’s kabaddi since its introduction at the Asian Games in 2010, while the men have won eight gold medals since the sport entered the Games in 1990. Iran are the only other country to have won the men’s title, in 2018.

**<><><>PUNEET/PTI/1203 HRS**

**<><><>PUNEET/PTI/1203 HRS**

**INDIA-LDC SUPPORT**

India has reaffirmed its steadfast partnership with the Least Developed Countries. Secretary (Economic Relations) in the Ministry of External Affairs, Sudhakar Dalela, participated in the Annual Ministerial Meeting of LDCs on the sidelines of the 81st UN General Assembly in New York. He called for accessible finance, investment in local production and job creation, and technology partnerships to support the sustainable and irreversible graduation of LDCs. Mr. Dalela also addressed an engagement on inclusive disaster and climate resilience, organised by Thailand, the Philippines, Japan and the UN Office for Disaster Risk Reduction. He highlighted India’s strengthened early warning systems, risk-informed infrastructure and disaster preparedness, as well as the Coalition for Disaster Resilient Infrastructure and India-ASEAN cooperation. He stressed the need to translate early warnings into timely action and reiterated India’s offer to host the Fourth UN World Conference on Disaster Risk Reduction in 2030.

Earlier, at a UN meeting on financing adaptation and just transition, Mr. Dalela highlighted India’s life-saving early warning systems and efforts to mainstream adaptation through national and state-level planning. He called for predictable finance for country-led adaptation and stressed that adaptation finance should protect vulnerable countries and communities without adding to their debt burdens.

**<><><>PUNEET/IANS/1349 HRS**

**PM-DEENDAYAL UPADHYAYA TRIBUTE**

Prime Minister Narendra Modi has paid tribute to Pandit Deendayal Upadhyaya on his birth anniversary today. In a social media post, Mr Modi highlighted that Pandit Upadhyaya regarded the upliftment of the person standing at the last row of society as the foundation of nation-building. The Prime Minister stated that his philosophy of Antyodaya continues to serve as a profound inspiration for public welfare and national progress. On the occasion, Mr Modi urged everyone to reaffirm their resolve to internalize Pandit Upadhyay's thoughts and ideals to fulfill their social and national responsibilities.

**JAISHANKAR-MEETING**

External Affairs Minister Dr S Jaishankar today held discussions with his Jamaican counterpart Kamina Johnson Smith, Foreign Ministers of Ghana Samuel Okudzeto Ablakwa, Suriname Melvin Bouva and the President of East West Center, Celeste Connors in New York. In a social media post, Mr Jaishankar said that during the meeting, they discussed how the world will not be defined by binary choices and countries will continue to make their choices based on interests, values and trust. They also agreed that the UN remains indispensable, while recognising the need for reform to reflect the aspirations and realities of the Global South. Dr Jaishankar noted that the voice of the Global South will continue to matter amidst geopolitical fragmentation, conflicts, climate change, economic uncertainty and technological disruption.

**PRIYA/1603HRS**

**POWER SECRETARY-MEETING**

Secretary of the Ministry of Power Pankaj Agarwal today held a meeting with the Chairman and Chief Executive Officer, EDF group, France Mr Bernard Fontana in New Delhi to review the ongoing engagement between India and EDF on the proposed deployment of EPR reactors in India. Discussions during the meeting centred on the deployment of EPR technology, India's regulatory reforms for the nuclear sector, cooperation on pumped hydro storage projects, and the way forward for a robust, mutually beneficial partnership. EDF apprised the Indian side of its efforts to build an ecosystem and supply chain in India for large-scale localization, and reiterated that a sizeable programme with multiple nuclear reactors would give suppliers confidence and enable economies of scale by leveraging Indian industry's capabilities. The Secretary briefed the French side on the progress made in finalizing India's regulatory framework for the nuclear power sector. The meeting was attended by officials from the Ministry of Power, the Ministry of External Affairs, Central Electricity Authority (CEA), NTPC Limited and NPCIL on the Indian side, and by officials of EDF and the Embassy of France in India on the French side.

***PRIYA/1722HRS***

**GUWAHATI-VANDE MATARAM CAMP**

A week-long Vande Mataram Camp organised by Mera Yuva Bharat Kamrup Metro was inaugurated at the Bani Kanta Kakati Auditorium of Srimanta Sankaradeva Kalakshetra in Guwahati today.

Youth Welfare and Sports Minister Biswajit Daimary while inaugurating the camp urged young people to become self-reliant and build themselves into capable individuals. He also said that sports should not be pursued only for winning awards, but also for maintaining good health and contributing to the progress of society. The camp, being held from September 24 to 30, brings together around 150 young participants from Assam, Nagaland, Arunachal Pradesh, Meghalaya, Sikkim, West Bengal and Bihar. The week-long programme will feature traditional dance and music, cultural exchanges, patriotic activities, constitutional awareness programmes and youth interactions, celebrating India’s rich cultural heritage. Director of Sports and Youth Welfare Ankur Bharali and Director of Mera Yuva Bharat Kamrup Metro, Assam, Dinabandhu Saha, were also present at the programme.

**<><><>RITUSHMITA TAMULI/GUWAHATI/MAIL/1718**